ఆంధ్రజ్యోతి శుక్రవారం 8, ఫిబ్రవరి 2013 గుంటూరు

## క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించాలి



డాక్టర్ గడ్డిపాటి జగదీష్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఎంసీఏ సభ్యులు

రేపల్లె(నిజాంపట్నం): క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలో గుర్తిస్తే వైద్యం సులువవుతుందని డాక్టర్ గడ్డిపాటి జగదీష్ అన్నారు. గురువారం ఎంసీఏ హాలులో విశ్వ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన చర్యల గురించి పవర్ ప్రాజెక్టను జగదీష్ ప్రదర్శించారు. కీ.శే పరుచూరి బాపయ్య చౌదరి, రత్న మాణిక్యం జ్ఞాపకార్థం శ్రీనాథ్, మధుసూధనరావులు ఆర్థిక సహాయంతో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్‌రావు, డాక్టర్ వాసుదేవరావు, లక్ష్మీనారాయణ, ఎంసీఏ కార్యదర్శి డాక్టర్ ప్రకాశరావు, పార్వతి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతో క్యాన్సర్ దూరం

**రేపల్లె, న్యూస్‌టుడే:** అవగాహనతో క్యాన్సర్ నుంచి దూరం కావచ్చని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ జి.జగదీష్ పేర్కొన్నారు. స్థానిక ఎంసీఏ హాలులో విద్యా



జగదీష్‌కు మెమెంటో అందజేస్తున్న వేజళ్ల ప్రకాశరావు

ర్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించే విధానాలను వీడియో ద్వారా వివరించారు. అనంతరం ఆయనకు ఎంసీఏ సభ్యులు మెమెంటో అందచేసారు. కార్యక్రమంలో ఎంసీఏ ఉపాధ్యక్షులు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, డాక్టర్ కె.వాసుదేవరావు, డాక్టర్ ప్రభాకరరావు, సభ్యులు పార్వతి, లక్ష్మీనారాయణ, విశ్వ విశాఖ విద్యార్థులు పాల్గొన్నారు.